కల్యాణం.. కమనీయం

- అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల లగ్గం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- అన్నదాన కార్యక్రమాలను నిర్వహించిన దాతలు

భూత్పూర్, మార్చి 9: భూత్పూర్ రామలింగేశ్వస్వామి ఆలయంతోపాటు, పోతులమడుగులో వేణుగోపాలస్వామి ఆలయం, అమిస్తాపూర్ ఆంజనేయస్వామి ఆలయాల్లో శనివారం శివపార్వతుల కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. అశోక్‌గౌడ్, భరత్ కల్యాణాన్ని జరిపించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, మన్నెమోని సత్యనారాయణ నాయకులు, సుదర్శన్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్, సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


మక్తల్ : ఉమామహేశ్వర ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం

జడ్చర్లటౌన్ : సంతోషిమాత ఆలయంలో..


భూత్పూర్‌లో శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర/దేవరకద్రరూరల్(కౌకుంట్ల), మార్చి 9: కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాలతోపాటు పలుగ్రామాల్లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కౌకుంట్ల శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో పార్వతీదేవి సమేతంగా మహాశివుడిని ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు మఠం సూగయ్య స్వామి, చంద్రశేఖరస్వామి వారి ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. దేవరకద్ర మండల కేంద్రంతోపాటు మండలంలోని గోపన్‌పల్లి, పుట్టపల్లి, లక్ష్మీపల్లి, వెంకటాయపల్లి, చిన్నరాజమూర్ తదితర గ్రామాల్లో శనివారం శివపార్వతుల కల్యాణాన్ని భక్తజనుల మధ్య వైభవంగా నిర్వహించారు. నాగారంలోని శివాలయంలో సత్యనారాయణ స్వామి వత్రం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ ఉన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, మార్చి 9 : మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్‌కాలనీ సంతోషిమాత ఆలయంలో వేదపండితులు శాస్త్రోకంగా శివపార్వతుల కల్యాణం జరిపించారు. అలాగే పారిశ్రామికవాడ ఆంజనేయస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం భక్తులు ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, మార్చి 9 : మండల వ్యాప్తంగా భక్తులు మహాశివరాత్రి వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. శనివారం బిజ్వారం పరమేశ్వర స్వామి ఆలయంలో పూజారి నర్సింహాచారి ఆధ్వర్యంలో శివుడికి అభిషేకం, హోమం, శివ పార్వతుల కల్యాణోత్సవం, అఖండ భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దంపతులు తిరుమలేశ్, నారాయణ, సుధాకర్ రెడ్డి, నర్సింహ, కృష్ణయ్య, భూపాల్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

మక్తల్ పట్టణంలో..

మక్తల్, మార్చి 9 : మక్తల్ పట్టణంలోని ఉమామహేశ్వర ఆలయంలో స్వామి, అమ్మవారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పస్పుల గ్రామంలోని వల్లభాపురంలో వెలసిన దత్తాత్రేయ స్వామి ఆలయంలో శనివారం శివ పార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివ పార్వతుల విగ్రహాలను పెళ్లిపీటలపై అలంకరించారు. కార్యక్రమంలో మక్తల్ ఎంపీపీ వనజ, పస్పుల సర్పంచ్ దత్తప్ప, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి, చిట్యాల సర్పంచ్ జానకి, నాయకులు లక్ష్మయ్య, నాగేశ్, శ్రీనివాసులు, అర్చకులు సిద్ది రామయ్య, రఘు పాల్గొన్నారు.

వేములలో..

మిడ్జిల్, మార్చి 9 : మండలంలోని వేముల గ్రామంలోని శివాంజనేయస్వామి ఆలయంలో శనివారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవాల్లో భాగంగా తలంబ్రాల కార్యక్రమం ముత్యాలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు భక్తులు పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యశోధ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, నాగమ్మ చిన్నఆంజనేయులు, దామోదర్‌రెడ్డి, వీరారెడ్డి, భీంరాజు, భాస్కర్‌రెడ్డి, పెంటయ్య, లింగంగౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

నగరేశ్వరాలయంలో అన్నదానం

మక్తల్ అర్బన్, మార్చి 9: మక్తల్ పట్టణంలో శివరాత్రి ఉపవాసం విడిచే భక్తుల కోసం నగరేశ్వర ఆలయం, జనార్దనస్వామి, వాసవీ మాత ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం భజనలు చేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ సహకారంతో నగరేశ్వరాలయంలో అన్నదానం చేశామని ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి కిషోర్, శ్రీనివాస్, కట్టా సురేశ్, వెంకటేశ్, కావలి శ్రీహరి, సుజిత్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, మార్చి 9: మండల కేంద్రంలోని పురాతన శివాలయం (లింగమయ్యగుడి) లో సోషల్ మీడియా పుట్టి అంజి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో యువకులు వెంకటేశ్, యశ్వంత్, మహేశ్, చెన్నారం మహిళలు పాల్గొన్నారు.

రాజాపూర్ మండలంలో..

రాజాపూర్, మార్చి 9 : మండలంలోని తిర్మలాపూర్‌లో మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. ముందుగా ఉత్సవ మూర్తులను గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మహేశ్వరి, రామకృష్ణాగౌడ్, రాంమూర్తి, రఘునందన్‌రెడ్డి, దశరథరెడ్డి, పుల్లారెడ్డి, మాధవచారి, శ్రీనివాస్, భీమయ్య, మల్లయ్య, చంద్రయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్నదానం

నారాయణపేట టౌన్, మార్చి 9: మహాశివరాత్రిని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరించిన భక్తులు శనివారం ఉదయం పలు శివాలయాలను దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా లింగయ్యగుడి, బారంబావి శివాలయం, లక్ష్మీ గణపతి ఆలయం వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని ఉపవాస దీక్షలు విరమించారు.

మూసాపేటలో..

మూసాపేట, మార్చి 9: మహాశివరాత్రి ఉపవాస దీక్షలు ముగింపును పురస్కరించుకొని రామస్వామికొండ ఓంనమఃశివాయ స్మరణతో మార్మోగింది. శనివారం ఉదయం నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు చేశారు. పరిగి మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద వేముల గ్రామానికి చెందిన గోవిందరెడ్డి భక్తులకు అన్నదానం చేపట్టారు.

రామలింగేశ్వరస్వామికి డీఎస్పీ పూజలు

మూసాపేట(అడ్డాకుల), మార్చి 9: కందూరు రామలింగేశ్వర స్వామిని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి వేడుకను పురస్కరించుకొని లింగోద్భవ సమయం శనివారం తెల్లవారుజామున ఆయన, కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చారు. గ్రామ పెద్దలు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం స్వామి వారికి అభిషేకం, అర్చనలతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రాజేశ్వర్‌శర్మ, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు రమేశ్‌గౌడ్, రవీందర్‌శర్మ, తోట శ్రీహరి, శ్రీనివాసులు, బుచ్చన్నగౌడ్, మనోహర్ ఉన్నారు.

మూసాపేట : అభిషేక పూజలు చేస్తున్న భక్తులు

నారాయణపేట టౌన్ : అన్నదానంలో పాల్గొన్న భక్తులు

దేవరకద్ర : గోపన్‌పల్లిలో శివపార్వతుల కల్యాణం

రాజాపూర్ : తిర్మలాపూర్‌లో శివపార్వతుల కల్యాణం

ఘనంగా నీలకంఠేశ్వరస్వామి పల్లకీసేవ

నీలకంఠేశ్వరస్వామికి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

పాలమూరు, మార్చి9: మహబూబ్‌నగర్ కొత్తగంజ్ నీలకంఠేశ్వర స్వామి మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు చేసి, భక్తులు ఉపవాసం విరమించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో చిన్నారులు కోలాటాలతో అలరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్,వార్డు కౌన్సిలర్, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

జడ్చర్ల, మార్చి 9 : మహాశివరాత్రి ఉత్సవాలు శనివారం కూడా కొనసాగాయి. మహాశివరాత్రిని పురస్కరించుకుని మండల ప్రజలు శుక్రవారం ఉపవాస దీక్షలు చేపట్టారు. దీక్షలు చేపట్టిన భక్తులు శనివారం ఉదయాన్నే లేచి స్నానాలు ఆచరించి శివాలయాల్లో పూజలు చేసి, దీక్ష విరమించారు. మండలంలోని కుర్వగడ్డపల్లి స మీపంలో మీనాంబరం వాగు ఒడ్డున ఉన్న పర్శవేదీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 9గంటలకు రథోత్సవం నిర్వహించారు. మండలంలోని బండమీదిపల్లి వద్ద గల శివగిరిక్షేత్రంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం శకటోత్సవం నిర్వహించారు. అదేవిధంగా బాదేపల్లి పాతబజార్‌లోని భాగేశ్వర ఆలయంలో ఉపవాసదీక్ష చేపట్టిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కొత్తతండా వద్ద చలమేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గంగాపూర్‌లోని తిలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు.

జడ్చర్ల : కుర్వగడ్డపల్లిలోని పర్శవేదీశ్వరస్వామి దర్శించుకుంటున్న భక్తులు

ఒబేదుల్లా కొత్వాల్‌కు సన్మానం


ఒబేదుల్లాకొత్వాల్‌ను సన్మానిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 9: రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను ఒబేదుల్లా కొత్వాల్‌ను శనివారం జిల్లా కేంద్రంలో మాజీ కౌన్సిలర్ ఫాతిమున్నిసా బేగం ఆధ్వర్యంలో సన్మానించారు. జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు కొత్వాల్‌కు పదవి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బెక్కరి అనిత, ఇమ్రాన్, రహెమాన్, జాకీర్, అవేజ్‌అహ్మద్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

వాజీద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర, మార్చి 9: మండలంలోని నార్లోనికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వాజీద్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. అలాగే మండలంలోని కోయిల్‌సాగర్ మాజీ సర్పంచ్ భర్త గంగపూరి ఇటీవల మృతి చెందాడు. దీంతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆయా గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు జేట్టి నర్సింహారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, రాధాకృష్ణ, యుగేంధర్‌రెడ్డి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

లక్ష్మారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్, మార్చి 9: మండలంలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి, పలు విషయాలు చర్చించినట్లు తెలిపారు. వెళ్లిన వారిలో నాయకులు సాయిధరగౌడ్, శ్రీధర్‌గౌడ్, లింగంయాదవ్, శేఖర్, రాజశేఖర్, వెంకటేశ్, శంకర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

కోర్టు కేసులు
★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861-All

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పెండింగ్ డీఏ మంజూరు చేయాలి

జడ్చర్లటౌన్, మార్చి9: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న డీఏను వెంటనే మంజూరు చేయాలని ఎస్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్ డిమాండ్ చేశారు. శనివారం జడ్చర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మంజూరు చేయాలని భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ నాయకులు శశిధర్, ప్రపుల్, ఆనందం, రఘు, అబ్దుల్లా, నాగేంద్రం పాల్గొన్నారు.

13 నుంచి ప్రయోగ తరగతులు

పాలమూరు, మార్చి 9 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఈనెల 13వ తేదీ నుంచి 3వ సెమిస్టర్ ప్రయోగ తరగతులు ప్రారంభించనున్నట్లు ఎంవీఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ సత్యనారాయణగౌడ్ తెలిపారు. ఈ ప్రయోగ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లించిన రశీదులు, ఐడెంటీకార్డులు తప్పక తీసుకోవాలని తెలిపారు. ఈ తరగతులు ఉదయం 10 నుంచి సాయంత్రం 4:30గంటల వరకు జరుగుతాయన్నారు. వివరాలకు 7382929609ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఊట్కూర్, మార్చి 9: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మక్తల్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. ఎస్సీ యోగేశ్‌గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం ఊట్కూర్, తిప్రాస్‌పల్లి గ్రామాల్లో జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో (ఐటీబీపీ)ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

చిన్నదర్పల్లిలో పర్యటించిన చైర్మన్

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 9: మున్సిపాలిటీలోని చిన్నదర్పల్లిని శనివారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పర్యటించారు. వార్డు కౌన్సిలర్ లతశ్రీ వార్డు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వార్డు సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.

పశువులకు టీకాలు

కృష్ణ, మార్చి 9 : మండలంలోని కుసుమూర్తి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం 108 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది లింగప్ప, పశుపోషకులు ఉన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్‌మార్చ్

- అదనపు ఎస్పీ రాములు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 9: శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిత్యం ప్రజల వెన్నెంటి ఉన్నారని నమ్మకం కల్పించడమే ఫ్లాగ్‌మార్చ్ ప్రధాన లక్ష్యమని అదనపు ఎస్పీ రాములు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇండియన్ ఫోర్స్ బలగాల, డిప్యూటీ కమాండెంట్ బృందంతో కలిసి శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పరదేశినాయుడు చౌరస్తా నుంచి లైబ్రరీ, రామమందిర చౌక్, బండ్ల గేరి, పాత రైల్వేగేట్, వీరన్నపేట, టీడీ గుట్ట, ఖలీల్ చౌక్, క్లాక్ టవర్, పాన్‌చౌరస్తా, తూర్పుకమాన్ మీదుగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వరకు చేశారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ అప్పయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో ఫ్లాగ్‌మార్చ్‌ను ప్రారంభిస్తున్న ఏఎస్పీ రాములు

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్సై అభిషేక్‌రెడ్డి

నవాబ్‌పేట, మార్చి 9: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని క్రీడాస్ఫూర్తిని చాటాలని ఎస్సై అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇప్పటూర్‌లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వాలిబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నీని ఎస్సై అభిషేక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఎస్సై మాట్లాడుతూ గ్రామీణస్థాయిలో ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల మెరికల్లాంటి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. ఇప్పటూర్‌లో వాలీబాల్ టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నవీరయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గౌసియాబేగం, మాజీ ఉప సర్పంచ్ రవికిరణ్, నాయకులు అబ్దుల్లా, నవనీతరావు, టోర్నీ నిర్వాహకులు శేఖర్‌గౌడ్, శ్రీహరి, లింగం, శివరాజ్, కృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

- మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 9: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. పురపాలిక శాఖ అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకున్నారు. శనివారం మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న మహిళల ఉద్యోగులను, సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ ఈ దేశాన్ని 17 సంవత్సరాల పాటు ప్రధానిగా ఇందిగాంధీ పరిపాలించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎంతో మహిళలు వివిధ రంగాల్లో చక్కటి ప్రతిభ చాటి దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారన్నారు. అనంతరం ఉత్తమ మహిళ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ షబ్బీర్‌అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, పారిశుధ్య విభాగ అధికారులు రవీందర్‌రెడ్డి, గురులింగం పాల్గొన్నారు.

సీఎంపై విమర్శలు చేయడం సరికాదు

సీఎం రేవంత్‌రెడ్డిపై మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ విమర్శలు చేయడం సరికాదని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ హితవు పలికారు. శనివారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పని చేస్తున్నాదని, ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. సీఎంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, డీసీసీ సెక్రటరీ సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

మక్తల్ టౌన్, మార్చి 9: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు మక్తల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి ఖోఖో పోటీల విజేతలకు శనివారం బహుమతులు అందజేసినట్లు బి.గోపాలం తెలిపారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లకు నగదుతో పాటు మెమెంటో, ట్రోఫీని అందించినట్లు తెలిపారు. అలాగే 20మంది మహిళా పీఈటీలను సన్మానించినట్లు పేర్కొన్నారు.

వైద్య శిబిరం

నారాయణపేట టౌన్, మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మహిళా పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం కార్మికులను మున్సిపల్ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పీయూ స్కాలర్‌కు బెస్ట్ పోస్టర్ అవార్డు

పాలమూరు, మార్చి 9: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో నేచర్ ఇన్స్పైర్డ్ ఇన్నొటివ్ ఇన్ కెమికల్ ట్రెండ్స్ అనే అంశంపై జరుగుతున్న మూడు రోజుల అంతర్జాతీయ సింపొజియంలో పాలమూరు యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో ప్రిన్సిపల్ డా.చంద్రకిరణ్ పీహెచ్డీ చేస్తున్న స్కాలర్ విజయలక్ష్మి బెస్ట్ పోస్టర్ అవార్డు పొందారు. ఆమె ఏ తెర్మో రెయ్యులేటెడ్ హైలీ రీజియో సెలెక్టివ్ మోనో అండ్ డై హలోజినేషన్ ఆఫ్ ఫేనాల్స్ అండ్ ఆమైన్స్ ఇన్ వాటర్‌బై లూయిస్ బేస్ అడక్ట్స్ (డీబీయూఐ)+I-,(డిబియూబీఆర్)+బీఆర్- అస్ గ్రీన్ రీజెంట్స్ అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఐఐసీటీ డైరెక్టర్ డా.శ్రీనివాస్‌రెడ్డి నగదుతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

సభ్యత్వ నమోద